# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"ఉషా! ఈ రోజు పనిమనిషి వచ్చినట్లు కన్పించడంలేదు. కాస్త పెరట్లో అంట్లన్నీ తోమేయ్" బట్టలు సర్దుకుంటున్న ఉషకి పురమాయించింది రాజేశ్వరి.

"వదినా! యాదమ్మ నాగా పెట్టిందంటే నాలుగురోజులు రాదు. కాస్త నా బట్టలు కూడా ఉతికెయ్యి" అపర్ణ తన బట్టలు తెచ్చి కుప్పగా ఉష ముందు పడేసింది.

ఉష చేస్తున్న పని ఆపి అపర్ణ బట్టలు తీసుకుని పెరట్లోకి నడిచింది. ఆ బట్టలు సబ్బులో ముంచి అంట్లు తోమడానికి కూర్చుంది.

"ఇదిగో ఉషా! ఓ ఆడపిల్ల జీవితం నాశనం కాకూడదు. పీటల మీద పెళ్లి ఆగిపోవడం అన్యాయం అని ఆరోజు మేమేమీ అడగలేదు. ఏది చేసినా చెయ్యకపోయినా ఊరుకున్నాం.

పెళ్లయి మూడునెలలయింది. మీ నాన్న ఆ రోజు లతకిచ్చినట్లే నీకూ కట్నం ఇవ్వడానికి సిద్ధపడ్డారు కదా. ఆ డబ్బు మరి మాకు ఇవ్వాలికదా. మేం

## పెద్దమనసు

**- చిట్టిపెద్ది ఉమ**



నోరులేనివాళ్ళం కాబట్టి నిమ్మళంగా ఆ ఊసే ఎత్తకుండా ఊరుకున్నారు. ఆ డబ్బుతో శుభ్రంగా జల్సా చేస్తున్నాడు కాబోలు... అల్లుడు ఫ్రీగా వచ్చాడు కదా అని. ఇద్దరు కూతుళ్ళు సమానమే అనైనా ఉండక్కర్లా'' రాజేశ్వరి పెరట్లోకి వచ్చి ఉష పుట్టింటికి వెళ్ళాక ఏం చేయాలో చెప్పడానికి నాంది పలికింది. పెళ్లయిన ఈ మూడు నెలల్లో ఉష దగ్గర మధ్య మధ్య ఈ టాపిక్ ఎత్తుతూనే వున్నారు ఇంట్లోవాళ్ళు.

రామశర్మ కూతుర్ని చూడ్డానికైనా ఓసారైనా రాలేదు. వస్తే కట్నం ప్రసక్తి వస్తుందని భయం కాబోలు అని ఎద్దేవా చేస్తుంటారు.


"వదినా! పండక్కి పట్టుచీరలు తీసుకోమను నాకూ, అమ్మకీ, అన్నయ్యకి డైమండ్ రింగ్ కావాలిట. పెళ్లిలో లాంఛనాలు సమంగా చెయ్యనేలేదు'' అపర్ణ తల్లి మాటలకి వంత పాడింది. ఉషకి మూడునెలల ముందు జరిగిన తన పెళ్లి రోజు కళ్లముందు కదలాడింది.

***



## మరోసారి తెలుగులో టాబు

హైదరాబాద్ అమ్మాయి టాబు బాలీవుడ్‌లో బిజీ స్టార్ అయినా కూడా తెలుగులో కొన్ని చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. వెంకటేష్, బాలకృష్ణ, నాగార్జునలతో కలిసి నటించిన టాబూ ఇన్నాళ్లకి మెగాస్టార్‌కి జోడీగా నటిస్తోంది. గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న తాజా చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇందులో తండ్రి పాత్రకి జోడీగా టాబు నటిస్తున్నట్టు వార్తల ద్వారా తెలుస్తోంది.




పట్టుచీరల గరగరలతో, నగల మెరుపులతో అటూ ఇటూ హడావుడిగా తిరుగుతూ సరసోక్తులతో కాలక్షేపం చేస్తున్న వాళ్లంతా ఒక్కసారి నిశ్శబ్దంగా అయిపోయారు.

"ఏమైంది?''

"ఏమైంది?''

ఒకరివైపొకరు ప్రశ్నార్థకంగా చూస్తున్నారు.

రామశర్మ మొహంలో టెన్షన్, ఆదుర్దా... రామశర్మ బావమరిదితో కలిసి కార్లో ఎక్కడికో బయలుదేరాడు.

"ఏమయింది? ఎక్కడికి వెళ్తున్నారు?''

"ఎందుకలా కంగారు పడుతున్నారు?''

"పెళ్లివాళ్ళు అర్జంటుగా రమ్మని కబురు పెట్టారుట. ఏదో మాట్లాడాలిట. ఫోన్ చేసారు''

"ఇంకో గంటలో వాళ్ళు ఇక్కడ ఉండాలి. అలాంటిది ఇప్పుడు మాటలేమిటి?''

"మాటలన్నీ ముందే మాట్లాడుకున్నారుగా?''

"ఏమో మనకేం తెలుసు. ఏం తేడా వచ్చిందో''.

పెళ్లి పందిట్లో గుసగుసలు, ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి.

బుగ్గన దిష్టి చుక్క పెట్టుకుని, కళ్యాణ తిలకం అద్దుకుని సర్వాలంకృతురాలైన ఉష దిగులుగా కూర్చుంది. ఈ టైములో పెళ్లివాళ్ళు రమ్మనమనడం ఏమిటీ... అదీ నాన్నగారే రావాలంటూ... ముందే ఇచ్చి పుచ్చుకోవడాలు, లాంఛనాలు, కట్నకానుకల గురించి వివరంగా అనుకున్నారు. అనుకున్నట్లే అన్నీ ఏర్పాటయ్యాయి.

ఉష స్నేహితురాళ్ళు ఉష టెన్షన్ పోగొట్టడానికి సరదాగా కబుర్లు చెబుతూ నవ్విస్తున్నారు.

నవ్వాలనుకున్నా నవ్వలేకపోతోంది ఉష.

రాత్రి వంటలకి, మధ్యాహ్నం కాఫీ, టిఫిన్లకి ఏర్పాట్లు అన్నీ సరిగ్గా జరుగుతున్నాయా అన్నది చూసుకుంటూ ఉష తల్లి కమలమ్మ అన్యమనస్కంగానే పనులు చక్కబెట్టుకుంటోంది.

వసుంధర వదినగారి వెనకే తిరుగుతోంది.

ఉషతోపాటు చెల్లెలు లతకి కూడా మర్నాడే పెళ్లి వసుంధర కొడుకు రాఘవతో. ఇద్దరు కూతుళ్లకీ, కట్నకానుకలు, లాంఛనాలు సమానంగా ఇస్తున్నాడు రామశర్మ.

'ఒకవేళ ఉష అత్తగారింట్లో కట్నం ఇంకా ఎక్కువ కావాలని పేచీ పెడతారేమో! ఒకవేళ అక్కడ ఎక్కువిస్తే తనూ ఊరుకోకూడదు. ఇక్కడా అలాగే ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టాలి' వసుంధర లోలోపల అనుకుంటోంది.

మొహం గంటు పెట్టుకుని గంటలో తిరిగి వచ్చాడు రామశర్మ, అనంతరామారావు.

'ఏమయింది?' అని అడగాలని ఉన్నా అదే తెలుస్తుంది అనుకుని నెమ్మదిగా దూరదూరంగా తప్పుకున్నారు.

రామశర్మ మరికొంతమంది దగ్గర బంధువులు ఓ గదిలో కూర్చుని కాస్సేపు తర్జనభర్జనలు పడ్డారు. కమలమ్మ కళ్ళు తుడుచుకుంటోంది మాటిమాటికీ.

'పెళ్లివాళ్ళు పెళ్లి రేపనగా ఇంకో యాభైవేలు కట్నం ఎక్కువ అడుగుతున్నారు. మాట నిలకడలేని మనుష్యులు' వసుంధర వదినగారిని ఓదారుస్తూనే తన కొడుకు ఆ పెళ్లికొడుక్కి ఏం తీసిపోడని అక్కడ ఎక్కువ కట్నమిస్తే ఇక్కడా ఇవ్వాల్సిందే అన్నది సూచిస్తూ తెగ లౌక్యంగా మాట్లాడుతోంది.

క్షణాల్లో అందరికీ తెలిసిపోయింది పెళ్లివారు ఇంకో యాభైవేలు ఎక్కువ ఇమ్మని పేచీ పెడుతున్నారని, ఇస్తేనే పెళ్లికి తరలివస్తారని.

అంతే... పెళ్లివారిల్లు 'ఫ్రీ ఫర్ ఆల్' డిబేట్‌కి వేదిక అయిపోయింది.

"ముందు అన్నింటికీ ఒప్పుకుని ఇప్పుడిలా పేచీలు ఏమిటో?"

"ఈమధ్య మనుష్యులకి మరీ సిగ్గూ ఎగ్గూ లేకుండా పోయింది."

"మరే... మన కాలమే నయం ఇలాంటివి లేవు."

"పాపం ఉష!"

"ముగ్గురాడపిల్లలు రామశర్మకి. ఇప్పటికే ఉన్నదంతా ఊడ్చి చేస్తున్నాడు పెళ్లిళ్లు. ఇంకా వెనకో ఆడపిల్ల వుంది. ఇంకా కావాలంటే ఎక్కడ నుంచి తెస్తాడు?"

"అవన్నీ వీళ్లకెందుకు పడతాయి. ఎవరి కక్కుర్తి వాళ్లది."

"ఛ... మరీ పెళ్లి రేపనగా ఇప్పుడు మాట తప్పడం ఏమిటి?"

"ఇంటి నిండా చుట్టాలు, బంధువులు... ఇప్పుడేమవుతుందో?

"లత పెళ్లి ఉందిగా. అది ఎలాగూ అవుతుంది."

"వసుంధరేం తక్కువదికాదు. అక్కడేమైనా ఎక్కువిస్తే ఇక్కడా గుంజితే కానీ కొడుకుని పెళ్లిపీట ఎక్కనివ్వదు"

చుట్టాలంతా అక్కడక్కడా చేరి గుసగుసలు పోతుంటే ఉష చుట్టూ చేరిన స్నేహితులు తలోరకంగా రియాక్ట్ అవుతున్నారు.

"వాళ్ల డిమాండ్‌కి తల ఒగ్గకూడదు. ఉషకేమన్నా కన్ను వంకరా, కాలు వంకరా?"

"ఇలాంటివాళ్లని నలుగురిలో తలెత్తుకోకుండా చేయాలి. ఇలాంటివాడిని ఏ ఆడపిల్లా పెళ్లి చేసుకోకూడదు."

"అవునక్కా. వీళ్ల డిమాండ్స్‌కి తల వంచడం సిగ్గుచేటు. స్త్రీ అబల కాదు సబల అని నిరూపించాలి" ఉష రెండో చెల్లెలు రజని ఆవేశంగా అంది.

"ఆ మధ్య ఎవరూ... ఆ... నిషాశర్మ...ఎలా తిప్పికొట్టిందో పెళ్లివారిని అలాగే చేయాలి."

"అవునేవ్. నిషాశర్మలాగా ఇది కూడా ఉషాశర్మ అని పాపులర్ అయిపోతుంది."

కొంతమందికి ఏమవుతుందో అని ఆందోళనగా వుంటే మరికొంతమంది 'ఎద్దు పుండు కాకినేం నొప్పి' అన్నట్లు మహా సరదాగా వుంది సిట్యుయేషన్.

"పక్క ఊళ్ళో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి మంత్రి గారు వస్తున్నారు సాయంత్రం. టీవీవాళ్ళు ఎలాగూ వచ్చే ఉంటారు. కబురు పెడితే ఇక్కడికీ వచ్చి కవర్ చేస్తారు" సుమిత్ర గుసగుసగా అంది వాసవితో.

సుమిత్రకి మహా థ్రిల్లింగ్‌గా వుంది పరిస్థితి చూస్తుంటే.

పీటలమీద పెళ్లి ఇలా హఠాత్తుగా చెడిపోయి టీవీలో కవర్ అయితే తనూ ఉష పక్కనే నిలబడి టీవీలో కనిపించవచ్చు.

ఉషాశర్మలాంటి ధీరవనిత పుట్టిన గడ్డగా ఈ చిన్న ఊరు పాపులర్ అయిపోతుంది.

"ఉషా" రామశర్మ ఉషని రమ్మని పిలిచాడు.

"అక్కా ధైర్యం తెచ్చుకో. ఆడది అబల కాదు."

"నిషాశర్మని గుర్తుకు తెచ్చుకోవే."

"నీకేమే. వీళ్ల కాకపోతే బోలెడంతమంది క్యూ కడతారు నీకోసం."

"ఉషా! ఏం చేయమంటావో నువ్వే చెప్పు" రామశర్మ ఉషనే అడిగారు.

ఉషకేం పాలుపోవడంలేదు.

'అప్పో సొప్పో ఎలా తెస్తారో నాకు తెలియదు. వాళ్లు అడిగింది ఇచ్చి పెళ్లి చేయండి అనగలదా తను. ఎమ్మే చదివింది. ఏదో ఓ చిన్న ఉద్యోగం దొరక్క పోదు. ఆ తరువాతే పెళ్లి...'

"ఇల్లు తాకట్టు పెట్టాల్సిందే అంత డబ్బు కావాలంటే. రేపట్నుంచీ రోడ్డు మీద పడాలి" కమలమ్మ కళ్ళు ఒత్తుకుంది.

తల్లి మాటల్లో అర్థం, తండ్రి 'ఏం చేద్దాం' అనడంలో గూడార్థం... వీళ్ల మనసు అవగతమైపోతోంది ఉషకి. పాపం వాళ్ళు మాత్రం ఏం చేస్తారు? ఎవరి దిగులు వాళ్లది.

"అమ్మా! లత పెళ్లి కానివ్వండి. ఇప్పుడిలా ఆఖరి నిముషంలో పేచీ పెట్టి నవాళ్ళు వీళ్లడిగింది ఇచ్చినా ఇంకా ఇంకా తెమ్మని వేధించరని గ్యారంటీ లేదు. ఇలాంటి మనుష్యులతో సంబంధం పెట్టుకోకపోవడమే మంచిది. వాళ్లకి రావక్కర్లేదని కబురు పెట్టండి" ఉష తన నిర్ణయం చెప్పి స్నేహితుల మధ్యకి వచ్చి కూర్చుంది.

"భలే నిర్ణయం తీసుకున్నావే!"

"ఇదే కరెక్టు. చెప్పుతో కొట్టినట్లు అవుతుంది వాళ్లకి."

లతకి అక్క పెళ్లి ఇలా అర్థాంతరంగా ఆగిపోవడం కష్టంగానే వున్నా అలాంటి ఇంట్లో అడుగు పెట్టకపోవడమే మంచిదనిపిస్తోంది.

అందరూ తలో రకంగా రియాక్ట్ అవుతున్నా ఉష మనసు పరిపరివిధాలా పోతోంది.

'జీవితం సినిమానో, నాటకమో కాదు. వీళ్లని పొమ్మంటే అంతకంటే మంచివాళ్ళు వస్తారని ఏంలేదు. తన ధైర్యాన్ని మెచ్చేసుకుని ఏ రాజకుమా

## జైల్లో హనీమూన్

ఫిలిప్పీన్స్‌లో ఒక జంట తమ పెళ్లికి ఏర్పాట్లు చేసుకోవడానికి నానా తంటాలు పడ్డారు. అనుకున్నవి సమకూర్చుకోవడానికి మరో మార్గం కనిపించక ఇద్దరూ కలసి అనేక షాపుల్లో దూరి ఎన్నో వస్తువుల్ని హస్తలాఘవంతో కాజేసారు. అయితే 'మాంగల్యం తంతునేనా' అనిపించుకునే దానికి ముందే వాళ్ల తంతు అంతమైంది. ప్రస్తుతం వాళ్ళ హనీమూన్ జైలుకు మాత్రమే పరిమితమైంది.

## అమెరికా వెనుకబాటుతనం

గత ఏడాది అమెరికాలో అరవై వేలమందికి ఇంజనీరింగ్ డిగ్రీలు వస్తే చైనాలో దానికి నాలుగురెట్ల మందికి డిగ్రీలు వచ్చాయిట. అదే టైంలో ఇండియాలో 80వేలమందికి పైన ఇంజనీరింగ్ డిగ్రీలు వచ్చాయి. చివరికి దక్షిణ కొరియా కూడా అమెరికాను అధిగమించింది. డాక్టరేట్స్‌లో అమెరికా ముందున్నప్పటికీ ఇంజనీరింగ్ డిగ్రీలలో ఆరవస్థానంలో ఉందిట. చివరకి అమెరికన్ స్కూళ్లల్లో కూడా తెలివైన విద్యార్థులు తరిగిపోతున్నారు. గ్లోబల్ స్టాండర్డ్‌లో 12వ గ్రేడ్ పిల్లలు 19వ స్థానంలో ఉన్నారుట. మేథ్స్ సైన్స్ సబ్జెక్టుల్లో 21 దేశాల పిల్లల్ని పరిశీలిస్తే 16వ స్థానంలో ఉందిట. సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇతర దేశాల వాళ్ళు కప్పగంతులేసుకుంటూ ముందుకు వెళ్ళిపోతూంటే తామెక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోతున్నామని అమెరికన్లు గగ్గోలు పెడుతున్నారు.

-విమలారామం



రుడో ఎగరేసుకుపోతాడనుకోవడమూ భ్రమే. ఆకర్షణీయంగా వున్నా తనేం అందగత్తెల జాబితాలోకి రాదు. ఇంకొకళ్ళు తక్కువ కట్నానికి వస్తారు అన్నది అనుమానమే.'

ఉష నిర్ణయం తెలిసిన బంధువుల్లో కలకలం మొదలయింది. ఒకళ్ళు మంచి పని చేసింది అంటే, పీటల మీద పెళ్లి చెడగొట్టుకోవడం ఏమంత తెలివైన పని?

వాళ్లడిగింది అటూ ఇటుగా ఏదో ఇచ్చేసి పెళ్లి జరిపించేయాల్సింది అని కొందరు.


అందరిదీ తలో రకం అభిప్రాయం.

ఊళ్ళో పెళ్లీడు మగపిల్లలు ఉన్న వాళ్ల గుండెల్లో, పెళ్లికి పెళ్లీడుకొచ్చిన కొడుకులతో వచ్చిన తల్లుల గుండెల్లో బండరాళ్లు పడ్డాయి. ఎక్కడ పెద్ద హీరోల్లా 'ఉషని నేను చేసుకుంటాను' అని నలుగురిలో నోరు జారతారేమోనని వాళ్ళ భయం.

## క్రేజీ త్రిష



'వర్షం' సినిమాతో తెలుగులో మంచి క్రేజ్‌ని సంపాదించుకున్న త్రిష తాజాగా 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' చిత్రం విజయవంతం కావడంతో ఆమె డిమాండ్ అమాంతం పెరిగిపోయింది. దాంతో తన పారితోషికాన్ని పాతిక లక్షల నుంచి 70 లక్షలకు పెంచేసిందట! త్రిష రాబోయే చిత్రం 'అతడు'పై ట్రేడ్ వర్గాల్లో మంచి ఆసక్తి కనిపిస్తోంది. అలాగే ఎం.ఎస్.రాజు ప్రభాస్ హీరోగా తీయబోయే 'పౌర్ణమి'లో కూడా నటించడానికి త్రిష అంగీకరించిందని, ఈ సినిమాలతో త్రిష క్రేజ్ మరింత పెరగవచ్చునని సినీవర్గాల ఉవాచ.




నోరెత్తడానికి వీల్లేదని వాళ్లవాళ్లు పిల్లలకి వార్నింగ్‌లు ఇచ్చుకున్నారు. పెళ్లీడు కొడుకులతో పెళ్లికి వచ్చిన విశాలాక్షి, కాత్యాయని కొడుకులకి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు నోరు తెరవకండని.

అయితే వసుంధర తోడికోడలు రాజేశ్వరికి మాత్రం ఇదో చక్కటి అవకాశం అనిపించింది.

ప్రైమరీ స్కూల్ టీచరైన కొడుక్కి ఉషని చేసుకుంటామని ఉదారత ప్రదర్శిస్తే అటు పేరుకి పేరు, ఇటు కొడుక్కి చక్కటి భార్య...! అంతే వసుంధరతో రామశర్మని అడిగించింది.

వెంకట రమణ బిఎ బిఎడ్ చేసాడు. పెద్ద అందగాడు కాదు. ఉష ఎమ్మే పాసయింది. అంతో ఇంతో రూపసి.

మళ్లీ పెళ్లి ఇంట్లో సందడి మొదలయింది.

"ఉష ఒప్పుకుంటుందా?" కొందరిలో సందేహం.

"శుభ్రంగా అనుకున్నట్లు ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్ళు అయిపోతాయి ఒకే టైములో" రామశర్మని అభినందించారు అందరూ.

ఉషకి నోరువిప్పే అవకాశమే రాలేదు.

ఒకళ్ళు తనని వద్దన్నారు. వాళ్ళబ్బాయి ఇంజనీర్, బోలెడు సంపాదిస్తున్నాడు కాబట్టి ఉష ఇంజనీరు కాకుండా ఒట్టి పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయినందుకు... తను వెంకట రమణని తనకంటే చదువు తక్కువ అని తిరస్కరించగలదా?

అదీ వాళ్లంతో ఉదారంగా ముందుకు వచ్చినప్పుడు... ఉష పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా అయింది.

"ఉషా! కంగ్రాట్స్. అనుకున్నట్లే పెళ్లయిపోయింది" ఉష స్నేహితులంతా అభినందనలతో ముంచెత్తారు ఉషని మర్నాడు పెళ్లి కాగానే.

***

"ఉషా! ఇదిగో మీ నాన్నని కట్నం డబ్బు రెడీ చేసి ఉంచమను. పండక్కి వచ్చినప్పుడు తీసుకుంటాం. వాడు ఫ్రిజ్, స్కూటర్ కొనుక్కోవాలనుకుంటున్నాడు. అన్నీ నువ్వూ అనుభవిస్తావుగా" రాజేశ్వరి మరోసారి గుర్తు చేసింది ఉషకి ఆ రోజు మధ్యాహ్నం పుట్టింటికి బయలుదేరినప్పుడు.

మూడునెలలుగా రాజేశ్వరి వీలు దొరికినప్పుడల్లా తనూ, తన కొడుకూ ఎంత ఉదారంగా ప్రవర్తించారో, ఉష జీవితం నాశనం కాకుండా పెద్ద మనసుతో ఎలా ఆదుకున్నారో స్వంత డబ్బా వాయించుకుంటూనే వుంటుంది. మధ్య మధ్య తను అంత 'పెద్ద మనసు'తో ప్రవర్తించినా రామశర్మ ఇంతవరకూ ముందు పెళ్లివాళ్లకి ఇవ్వాలనుకున్న కట్నం తమకి ఇవ్వలేదని దెప్పుతూ వుంటుంది.

ఆ సమయంలో రాజేశ్వరికి ఆ పెళ్లి కొడుకు ఇంజనీర్, వెంకట రమణ టీచర్ అన్నది గుర్తుకు రాదు. 'పెద్ద మనసు'తో ఆదుకున్నాను అని రాజేశ్వరి కొట్టుకునే డబ్బా వెనకాల డబ్బు ఫేక్టర్ ఉందనే వుంది. రాజేశ్వరి తన కొడుక్కి లాభసాటి బేరం చేసింది. రామశర్మ అనుకున్నట్లు అనుకున్న సమయానికి కూతురు పెళ్లి కానిచ్చేడు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టకుండా. మధ్యలో నలుగుతున్నది మాత్రం తను.

తన ఆశలకి, కోరికలకి సమాధి కట్టుకుని బతుకు ఈడుస్తున్నది మాత్రం తను.

బస్ కదులుతుంటే బస్సు ఎక్కించాలని వచ్చిన వెంకట రమణవైపు చూస్తూ చేయి ఊపింది ఉష కళ్ళు నీళ్ళు నిండిపోగా.

తనని విడిచి వుండలేక బాధ పడుతోందని వెంకటరమణ పొంగిపోయాడు. తన అదృష్టానికి మురిసిపోయాడు.

★